


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,18 జులై 2025

8 పేజీలు


## అంతా.. ఆ ఎక్సైజ్ సిఐ ఇష్టమే..

# తీరు మామూళ్లే..!



### -ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు..

- ఊరూరా బెల్టు దుకాణం... ఇది కదా కుంభకోణం
- పల్లెల్లో మద్యం పరవళ్లు, నిబంధనలకు నీళ్లు
- మత్తే విపత్తుగా.. జాతీయ రహదారి 216ను ఆనుకొని రెండు లైసెన్స్ షాపులు
- ఎనీ'టైం' మందు... సిట్టింగ్స్
- మద్యం వ్యాపారులు నచ్చినట్లు లూజు విక్రయాలు, డెల్యూషన్స్‌తో బరితెగింపు
- మద్యానికి బానిసలుగా పేదలు
- కన్నీళ్లు పెట్టుకుంటున్న మహిళలు
- మాఫియాకు అడ్డుకట్ట పడని వైనం
- బెల్టు షాపులో యధేచ్ఛగా ఎన్‌డిపి మద్యం విక్రయాలేనా..?
- క్వాటర్‌పై రూ.50 అదనంగా అమ్మకాలు
- సౌత్ ఎక్సైజ్ అధికారి పరిధిలో నో రూల్స్.. నో క్లోజింగ్
- 24/7 ఓపెన్‌లోనే ఉంటున్న పలు మద్యం షాపులు
- పేరుకే ఎం.ఆర్.పి కానీ బెల్టుషాపుల్లో అంతా అధికమే..!
- నెలనెలా రూ.62 వేలు ఒక్కో షాపు నుంచి మామూళ్లు
- మాఫియా గుప్పిట్లో ఎక్సైజ్ సౌత్ స్టేషన్ అధికారి..!
- డెత్ " స్పిరిట్ "... కబళిస్తున్న నకిలీ మద్యం..!
- ప్రభుత్వం స్పందిస్తేనే ప్రయోజనం





జె.రామారావుపేట రామావైన్స్‌లో లూజ్ విక్రయాలు

కాకినాడ సౌత్ ఎక్సైజ్ సిఐ నిరంజన్ పరిధిలో కొందరు మద్యం వ్యాపారులు నచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. వారిని నియంత్రించాల్సిన సౌత్ స్టేషన్ అధికారి ' మామూళ్ల ' పేరిట ప్రోత్సహిస్తుండడంతో దుకాణాల వద్ద నిబంధనలకు తూట్లు పడుతున్నాయి. ఎక్సైజ్ చట్టాన్ని పరిరక్షించాల్సిన సౌత్ స్టేషన్ సిఐ నిరంజన్ తన అధికారిన్ని దుర్వినియోగ పరుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి... అవినీతికి పాల్పడిన ఎక్సైజ్ అధికారులపై రాష్ట్ర ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నా.. కాకినాడ జిల్లా పరిధిలోని కొందరు ఎక్సైజ్ స్టేషన్ అధికారుల తీరు ఏ మాత్రం మారడం లేదనేది తీవ్రంగా వినిపిస్తుంది. తనకు నచ్చినవారు రాత్రి పగలు తేడా లేకుండా ఎనీ టైం మందు, లూజు విక్రయాలు, డెల్యూషన్ చేయడం, బెల్టు షాపులు ఏర్పాటు చేసి ఎం.ఆర్.పి వైలేషన్, నకిలీ మద్యం యధేచ్ఛగా విక్రయిస్తున్నా కనీసం స్పందించడం లేదని చెబుతున్నారు. తన పరిధిలో గల కొన్ని షాపుల నుంచి రూ.62 వేలు నెలనెలా లంచంగా అందుకుంటూ మద్యం షాపు నిర్వాహకులకు యధేచ్ఛగా బరితెగించమని సహకరించడం తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఈ సిఐ తీరు మామూళ్లే పై ఉభయగోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్ర స్థాయిలో పరిశీలనాత్మక కధనం...


- మిగతా 2 లో..


ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో

# అభివృద్ధి దిశగా పోస్ట్ ఆఫీసులు పనిచేస్తున్నాయి

### -కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**రాజోలు,మేజర్‌న్యూస్:** అభివృద్ధి దిశగా పోస్ట్ ఆఫీసులు పనిచేస్తున్నాయని కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణ అభివృద్ధిశాఖలసహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ వెల్లడించారు. గురువారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం అనంతరం ఆయన మాట్లా డుతూ సేవింగ్స్ బ్యాంక్, పేమెంట్స్ బ్యాంక్‌గా పోస్టా ఫీసులు పనిచేస్తున్నా యని,24 నుంచి 48 గంటల్లో పార్సెల్స్ డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు.దేశసగటులో రెండింతలు వృద్ధి దిశగా ఏపీ పోస్టాఫీసులు పనిచేస్తున్నాయన్నారు. మొబైల్ ఏటీఎం రూపంగా పోస్టల్ ఉద్యోగి పనిచే స్తున్నారన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.1500 కోట్లు పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేయడం జరిగింద న్నారు.పాతకాలంలో పోస్టాఫీస్ అంటే కేవలం లేఖలు పంపించే స్థలం మాత్రమే అనిపించేదని కానీ ఈ రోజుల్లో సేవింగ్స్ బ్యాంక్, పేమెంట్స్ బ్యాంక్, పార్సెల్‌డెలివరీ కేంద్రంగా మారిందన్నారు. ప్రతి గ్రామంలో పోస్టాఫీస్ ద్వారా అందుబాటులో లేని సేవలేమీ ఉండమన్నారు ప్రజల జీవనంలో పోస్ట్ ఆఫీసులు ఎంతో ప్రాధాన్య తను సంతరించుకున్నాయ న్నారు ప్రస్తుత కాలంలో వీటి ప్రా ముఖ్యత ఎంతో పెరిగింద న్నారు.గత ఏడాది రూ.5 వేల కోట్లతో దేశ వ్యాప్తంగా పోస్టల్ ఐటీ వ్యవస్థను పునరుద్ధరించి, ప్రతి పోస్టాఫీస్‌కి ఆధునిక సాంకేతికత అందజేసామన్నారు.ఇప్పుడు లెటర్లతోపాటు,పార్సెల్స్‌ట్రాకింగ్, ఎస్ఎంఎస్ అప్డేట్స్, కేవలం 1-2 రోజుల్లోనే డెలివరీ వంటి సాంకేతిక సేవలు అందుబాటులో ఉన్నాయ న్నారు.ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ శాఖ సాధించిన 14%వృద్ధి,దేశ సగటు 7%తో పోల్చుకుంటే


- తరువాయి 2లో..




# 'ఖేలో ఇండియా' కింద కాకినాడలో క్రీడల అభివృద్ధికి సహకరించండి

### -కేంద్ర మంత్రి మాండవీయను కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ పార్లమెంటు పరిధిలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా క్రీడలను అభివృద్ధి చేసేందుకు 'ఖేలో ఇండియా'కింద మౌళిక వసతులు కల్పించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులుతో కలసి కేంద్ర క్రీడల శాఖ మంత్రి


- తరువాయి 2లో..

# రమ్మన్నారు పొమ్మన్నారు

**– బాలికకు ఈ ఏడాది విద్య లేనట్టేనా..?**
**– ఆందోళనలో విద్యార్థి, తల్లిదండ్రులు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ తప్పిదానికి ఒక బాలిక విద్య ఈ యాడాదిలో అగమ్య గోచరంగా మారుతున్న వైనం ఇది. గంగవరం మండలం పిడతమామిడి గ్రామానికి చెందిన వాకాడ కుసుమ అర్చన గోకవరం మండలం మల్లవరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో 7 తరగతి చదువుతుంది. జగ్గంపేట వెంకట నాగ గురుకుల పాఠశాల స్కూల్ వెనకవైపు గల స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశానికి పరీక్షలు రాసినట్టుగా బాలిక బంధువులు తెలిపారు. అయితే మల్లవరం ప్రభుత్వ స్కూల్లో ఆరో తరగతి చదువుతుండగా ఈ పరీక్షలు రాసిందని అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశ కొరకు రాసిన పరీక్ష ఫలితాలలో కౌన్సిలింగ్ కాకినాడ రమ్మనమని సంబంధిత అధికారులు తెలియపరచడంతో కాకినాడ వెళ్ళమని చల్లంగి కాకినాడలో ఉన్న పాఠశాలలో మాత్రమే సీట్లు ఉన్నాయని వారు తెలపడంతో దూరమని మేము వద్దన్నామని బాలిక బంధువులు తెలిపారు నాటి నుంచి యధావిధిగా మల్లవరం లో ప్రభుత్వ స్కూల్ కి మా అమ్మాయి వెళ్తుందని బాలిక తల్లి వాకాడ వెంకటలక్ష్మి తెలియజేసింది. మీ పాపకు మా పాఠశాలల్లో ప్రవేశం ఉంది తీసుకురండి అని ప్రస్తుత ఇంచార్జ్ కృష్ణవేణి మాకు ఫోన్ ద్వారా బుధవారం తెలియపరచడంతో మల్లవరం స్కూల్లో ఉన్న అమ్మాయిని జగ్గంపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల తీసుకొచ్చామన్నారు. అయితే పాపతోపాటు సర్టిఫికెట్లు కూడా తీసుకురావాలని తెలియపరచడంతో గురువారం టిసి తీసుకుని పాఠశాలకు వచ్చామన్నారు వచ్చిన తర్వాత ప్రవేశానికి అవకాశం లేదని చెప్పడంతో మా అమ్మాయిని ఏం చేయాలో దిక్కు తోచడం లేదని బాలిక బంధువులు వాపోయారు దీనిపై గురుకుల పాఠశాల ఇంచార్జ్ కృష్ణవేణి మాట్లాడుతూ పొరపాటు జరిగిపోయిందని ఇప్పుడు ఏం చేయమంటారు అంటూ సమాధానం చెప్పారని బాలిక బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గురుకుల పాఠశాలలో ప్రవేశానికి రమ్మనమని. పొమ్మంటున్నారు ఈ ఏడాది మా అమ్మాయి చదువు పరిస్థితి ఏమిటని అధికారులను ప్రశ్నిస్తున్నారుపాఠశాలలో మీ అమ్మాయిని జాయిన్ చేయడానికి రావాలని సమాచారం అందుకున్న బాలిక తల్లిదండ్రులు కలిసి గురుకుల పాఠశాలకు వచ్చారు అయితే జాయినింగ్ లేదు అనడంతో సర్టిఫికెట్స్ బట్టలతో బాలిక, తల్లిదండ్రులు నిరుత్సాహంతో విను తిరిగారు. బాలిక స్వస్థలం పిడత మామిడి కావడంతో ప్రయాణ సౌకర్యానికి బస్సులు అంతంత మాత్రమే ఉండడంతో గురువారం రాత్రి ఎక్కడ తలదాచుకోవాలంటే ఆవేదనతో మీడియా ముందు వాపోయారు. ఇది ఇలా ఉండగా ఒక బాలికను పాఠశాలలో ప్రవేశం నిమిత్తం పోలీసు వారు ప్రజాప్రతినిధులు పోలీసులు రంగ ప్రవేశం చేయడం గమనార్హం.

## అంతా..ఆ ఎక్సైజ్ సిఐ ఇష్టమే..

# తీరు మామూళ్లే..!

**ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో**

నవ్యాంధ్రలోని పల్లెసీమలు పచ్చదనంతో కళకళలాడుతుంటే మరోపక్క గొలుసు దుకాణాలతో నిండిపోతున్నాయి.. లైసెన్స్ మద్యంషాపులకు అనుబంధంగా ప్రతీ గ్రామంలో బెల్టుదుకాణాలు వెలుస్తున్నాయి. కొన్నిచోట్ల వీటి ఏర్పాటుకు వేలం పాటలు కూడా పెడుతున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో మాఫియా బరితెగింపు ఎంతో అర్ధమవుతుంది. దీనికి ఉదాహరణగా ఉప్పలంక గ్రామంలో బెల్టుకు వేలం పాట నిర్వహించగా రూ.30 లక్షలకు పాడి ప్రస్తుతం రెండు బెల్టులు నిర్వహిస్తున్నారు. ఒకటి జాతీయ రహదారి 216 కి కూతవేటు దూరంలో కాగా.. మరోటి ఉప్పలంక గ్రామంలో బెల్టు ఉంది. ఇక్కడ రూ.50 అదనంగా క్వాటర్‌పై ఎంఆర్‌పి వైలేషన్‌తో అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ బెల్టుకి మద్యం సౌత్ సిఐ పరిధిలోని మద్యం షాపు నుంచి ఈవెల్‌తో సహా సరఫరా జరుగుతుండడం కొసమెరుపు. దీనికి కారణం లెబుల్స్ లేకుండా బెల్టులో అమ్మకాలు చేస్తుంటే మందుబాబులు గొడవ చేస్తుండడమే కారణంగా తెలుస్తోంది. అదే విధంగా ఏటిమొగలో పది బెల్టుషాపులు ఉన్నాయి. కొవ్వూరు గ్రామంలో రెండు అతి పెద్ద బెల్టు షాపులు నడుపుతున్నారు. ఇవి కాక ఇంకా అనేక బెల్టులు నడుస్తున్నాయి. ఇంత అక్రమ మద్యం ఏరులై పారుతుంటే కనీసం సౌత్ ఎక్సైజ్ సిఐ నిరంజన్ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించకుండా ఉండడంపై ఇప్పటికీ పలు ఫిర్యాదులు రాష్ట్ర ఎక్సైజ్ ఉన్నతాధికారులకు అందినట్లుగా తెలుస్తోంది.

**–మత్తే విపత్తు..**

కాకినాడ టూ యానాం జాతీయ రహదారి 216 సర్వీసు రోడ్డు కూడా లేని రోడ్డుకి ఆనుకొని నగర, గ్రామీణ పరిధిలో రెండు లైసెన్స్ మద్యం షాపులు నడుపుతున్నారు. ఇది చాలా ప్రమాదకర హెచ్చరిక. మద్యం షాపుల వద్దే సిట్టింగ్ వేసి క్వాటర్, ఆఫ్ తాగేస్తున్న మందుబాబులు మత్తులో జాతీయ రహదారిపైకి వస్తే ఎంత ప్రమాదం, ఇంట్లో వారి పిల్లల పరిస్థితి ఏమిటి..? దానికి కారణంగా ఎవరిని చెప్పవచ్చు. నిబంధనలు పక్కాగా చెబుతున్నాయి. జాతీయ రహదారికి 220 మీటర్ల ఎయిర్ దూరంగా షాపుల ఏర్పాటు చెయ్యాలని మరి రహదారిని ఆనుకొని మద్యం షాపులు నిర్వహించడం వెనుక ఎన్ని లక్షలు ఎవరికి అందాయో మరి..

**–డెత్ ‘ స్పిరిట్ ’ ... కబళిస్తున్న నకిలీ మద్యం..!**

ఇటీవల ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని యూనిట్లు ఏర్పాటు చేసి భారీగా కల్తీ సరుకు తయారీ చేస్తున్న ముఠాను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిణి సాహసంతో పట్టుకున్నారు. అయితే ఈ నకిలీ మాఫియా కొన్ని కోట్ల నకిలీ సరుకు తయారు చేసి అన్ని ప్రాంతాలలోని బెల్టులే ఆధారంగా విచ్చలవిడిగా అమ్మకాలు చేసినట్లు తెలుస్తోంది. వాటి ఆనవాళ్లు సౌత్ స్టేషన్ పరిధిలోని అనేక గ్రామాల్లో గల బెల్టుల్లో కూడా ఉన్నాయన్నది విశ్వసనీయ సమాచారం. అయితే అది ఇప్పుడు బ్రాండ్ పేరు మార్చి సరుకు అందిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇది ఎంతవరకు నిజమన్నది జిల్లా ఎక్సైజ్ అధికారులు నిగ్గు తెల్చాల్సి ఉంది. ఈ మాఫియాకు లక్షల్లో లంచాలు అందిస్తున్నట్లు అందుకే ఈ దొంగలకు రెడ్‌కార్పెట్ కొందరు ఇన్‌స్పెక్టర్లు వేస్తున్నట్లుగా చెబుతున్నారు.

**–ఊరూరా బెల్ట్ దుకాణం.. ఇది కదా కుంభకోణం..!**

అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. కాకినాడ సౌత్ స్టేషన్ ఇలాకాలో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇక్కడ మందు దొరకని ఊరు లేదు. కొవ్వూరు, పెదపూడి చుట్టుప్రక్కల గ్రామాలు, ఏటిమొగ, జె.రామారావుపేట శివారు ఇలా అనేక ప్రాంతాల్లో పాటుల పెట్టి మరీ బెల్టులు దక్కించుకున్న వారికి లైసెన్స్ మద్యం షాపుల నుంచి యధేచ్ఛగా సరుకు అందుతుంది. ఈ సరుకు నకిలీ దా..? ఏ సరుకు బెల్టుకి వెళుతుందో ఎవరికి ఎరుక.. దానిని అడ్డుకునే వారే లేరు.. అడపాదడపా ఎస్‌టిఎఫ్ వచ్చి పట్లుకున్నా.. సరైన గట్టి కేసులు పెట్టకుండా వదిలేయడంతో మరీ బరితెగిస్తున్నారు. దొరికిన వారే మళ్లీమళ్లీ దొరుకుతున్నా కఠిన చట్టాలతో కేసులు పెట్టకుండా వ్యవహరించడం చాలా దారుణంగా చర్చిస్తున్నారు. ఇలా సహకరిస్తున్నాం కాబట్టి మామూళ్లు పెంచాలని.. ఆ విధంగా లక్షల్లో నెలనెలా లంచాలు ఎక్సైజ్ స్టేషన్ అధికారి మెక్కుతున్నట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ఉల్లంఘనపై చాలా సీరియస్‌గా ఉంది. ఎమ్మార్పీ ఉల్లంఘనలకు పాల్పడితే రూ.5 లక్షల జరిమానా. అదే విధంగా వైన్ షాపు పరిధిలో బెల్టుషాపులు నిర్వహించినా రూ.5 లక్షలు జరిమానా ప్రకటించింది. ప్రభుత్వ విధానాలను ఖచ్చితంగా అమలు పర్చాల్సిన ఎక్సైజ్ స్టేషన్ అధికారుల్లో కొందరు అవినీతికి పాల్పడుతున్నారు. మాఫియాతో చేతులు కలుపుతూ నెలనెలా మామూళ్లు దండుకుంటున్నారు. ఇప్పటికైనా సౌత్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని లైసెన్సీల అక్రమాలు, బెల్టుషాపుల నిర్వహణ, లూజు విక్రయాలు, డెల్యూషన్, ఎంఆర్‌పికి మించి బెల్టుల వద్ద మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ‘ఖేలో ఇండియా’ కింద కాకినాడలో క్రీడల అభివృద్ధికి సహకరించండి

మొదటిపేజి తరువాయి

మన్ సుఖ్ మాండవీయను ప్రత్యేకంగా కలిసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో క్రీడ అభివృద్ధిపై చర్చించారు. జిల్లా కేంద్రం కాకినాడలో గల జిల్లా క్రీడామైదానంలో మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. వచ్చేఏడాది ఆంధ్ర ప్రదేశ్‌లో మార్షల్‌ఆర్ట్స్ గేమ్స్ నిర్వహించే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రికి ఈసందర్భంగా ఎంపీ ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈక్రీడల నిర్వహణ ద్వారా రాష్ట్రంలో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌కు మరింత ప్రాముఖ్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి దిశగా పోస్ట్ ఆఫీసులు పనిచేస్తున్నాయి

మొదటిపేజి తరువాయి

అద్భుత మైన దన్నారు. అందరికీ మొబైల్ ఫోన్లు, బయోమెట్రిక్ డివైజులు, థర్మల్ ప్రింటర్లను అందజేసి, ప్రతి పోస్టల్ ఉద్యోగిని మొబైల్ ఏటీఎంగా మార్చే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్ట బోతున్నామన్నారు తల్లికి వందనం పథకం ద్వారా పంపిన ?10,000 కోట్లలో ?1,500 కోట్లకు పైగా గ్రామాల్లో పోస్టాఫీస్ సేవల ద్వారా చేరాయన్నారు ఇంటి వద్దే ఈ సేవలు అందిం చడంతో ప్రజలకు అనుకూలంగా వీటి సేవలు మారాయన్నారు. ఇటీవల 3,000 చదరపు అడుగుల లో నిర్మించిన కొత్త పోస్టాఫీ సులు ప్రైవేట్ సర్వీస్ కేంద్రాల కంటే మెరుగ్గా ఉంటా యని, ఖర్చులు ఎక్కువ అయిన కేంద్ర ప్రభుత్వం వాటికీ మద్దతు ఇస్తున్నదన్నారు. స్థానిక ఎంపీ హరీష్ మాదుర్ సూచించిన ప్రతి సమస్యను ఫాలోఅప్ చేస్తానని భరోసా ఇచ్చారు. కేంద్ర రాజ ధానిలో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా హరీష్ మాధుర్ వారి ఆహ్వా నానికి ప్రాముఖ్యతను ఇచ్చి స్థానికంగా వచ్చి ప్రారం భోత్సవంలో పాల్గొనడం జరిగిందన్నారు కోనసీమ ప్రజలు ఎంతో స్వచ్ఛమైన మనసుతో, సహనంతో ఉంటారనీ వారి ఆత్మీయత, ప్రేమాభిమానా నికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పోస్టల్ ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి

**–నూతన కమిటీకి జ్యోతుల నవీన్ పిలుపు**

**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** గండేపల్లి సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కాకినాడ జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్‌అన్నారు. గండేపల్లి మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు అధ్యక్షతన గండేపల్లి సొసైటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో భాగంగా గురువారం సొసైటీ కార్యాల యంవద్ద ఏర్పాటుచేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతులనవీన్ విచ్చేశారు. ముందుగా నూతన కమిటీ చైర్మన్‌గా కంటిపూడి సత్యనారాయణ, డైరెక్టర్లుగా గొల్లవిల్లి అన్నవరం, కంటిపూడి రామారావు రిజిస్టర్లో సంతకం చేసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీ దుస్సాలువాలు కప్పి పూలమాలలువేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ రైతులకు రుణ సౌకర్యాలను తక్కువ వడ్డీ కల్పించేది సొసైటీ అని గుర్తుచేశారు. ప్రభుత్వప్రైవేట్ బ్యాంకుల లో రుణాల కోసం రైతులు పడి గాపులు కాస్తూ ఉన్నారని సొసైటీలో తక్షణమే రైతులకు రుణాలు కల్పించే దిశగా సొసైటీలు ఏర్పడ్డాయి అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. అదేవిధంగా పాత రుణాలున్న రైతులు చెల్లిస్తే మరి కొంతమంది కొత్త రైతులు పొందే అవకాశం ఉంటుందన్నారు.

మరి ముఖ్యంగా సొసైటీల ద్వారా తీసుకున్న రుణాలు టైం టు టైం చెల్లించడం ద్వారా 70 పైసలకే వడ్డీతో రుణాలు లభ్యం అవుతాయని లేకుంటే అధిక వడ్డీ వసూలు చేస్తారని గుర్తు చేశారు. ఇది గమనించి రుణం తీసుకున్న రైతులు టైముకు చెల్లించి మరల రుణం పొందవచ్చును అన్నారు. ఇటువంటి అవకాశాలను ప్రతి రైతు సద్విని చేసుకోవాలని కోరారు. అలాగే ఈ సమావేశంలో పోతుల మోహన్ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, అడబాలభాస్కరరావు, తదితరులుసొసైటీఅభివృద్ధికి వారివారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉంటా-దాట్ల



**అల్లవరం, మేజర్ న్యూస్** : లక్ష్మేశ్వర వ్యవసాయ సహకార పరపతి సంఘం కొమరగిరిపట్నం-1 అధ్యక్షులుగా జనసేన నాయకులు దాట్ల కృష్ణంరాజు పదవీ బాధ్యతలు గురువారం చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నిత్యం అందుబాటులో వుంటాను అని, సబ్సిడీ పై ఎరువులు, విత్తనా లు, బ్యాంకు రుణాలు రైతులకు అందేలా కృషి చేస్తా ను అని తెలియజేసారు, సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసి అభివృద్ధి బాటలో పయనించే లా కృషి చేస్తానని తెలియజేస్తూ గ్రామం లో వ్యవసాయం ను ప్రోత్సహమ్ చేసేలా తన తోడ్పాడు అందిస్తా అని తెలియజేసారు, ఈ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి పశు గణాభివృద్ధి శాఖ చైర్మన్ యాళ్ళ దొరబాబు, జనసేన సీనియర్ నాయకులు కల్వకులను తాతాజీ, లింగోలు పండు, పిండి రాజా,%ుతీ%. మానస, ఇసుకపట్ల రఘుబాబు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరు సత్తిబాబు రాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సొసైటీ అధ్యక్షుడు దాట్ల కృష్ణంరాజుకి, డైరెక్టర్లుగా నియమింపబడిన పిండి సత్యనారాయణ మరియు కొప్పిశెట్టి రాఘవులు లకు సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో అల్లవరం సెంట్రల్ బ్యాంకు మేనేజర్ గుద్దటి ప్రియదర్శిని,అల్లవరం సొసైటీ అధ్యక్షుడు కంకిపాడు గోపి, దేవ గుప్తం సొసైటీ అధ్యక్షుడు వేగి రాజు వెంకట్రాజు, మొగలమూరు సొసైటీ అధ్యక్షుడు నార్ని సత్యనారాయణ, ఓడలరేవు సొసైటీ అధ్యక్షుడు లింగమ్ చిన్ని, కంకిపాటి వీరబాబు పోలిశెట్టి బాబులు వంగనాయుడు, డి రావులపాలెం ఎంపీటీసీ తిక్కా శేషుబాబు, బెండమూర్లంక జనసేన నాయకులు గుర్రం కృష్ణ, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మంతెన సురేష్ రాజు, మెట్ల రామమూర్తి సొసైటీ సీఈఓ కొమ్మూరి సత్తిబాబు, గుర్రం యేసు,లక్ష్మనేశ్వర సొసైటీ సీఈఓ గాదిరాజు గోపాల కృష్ణం రాజు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గునిశెట్టి చినబాబు, డిసిఎమ్ చైర్మన్ దాట్ల గోపిరాజు, నీటి సంగం వైస్ చైర్మన్ యర్రంశెట్టి నాగేశ్వరరావు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లా రాము, కడలి లాయర్ శ్రీను, జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ కటికి రెడ్డి బాబి, సీనియర్ నాయకులు పిండి గణపయ్య,పిండి సురేష్, గుర్రం లవకుమార్ పోచన పెద్ది వెంకటేష్, పిండి మధు, వార్డ్ మెంబెర్ నార్ని అన్నపూర్ణ, చిట్నీడి శ్రీను, పర సా కిరణ్, లింగం శ్రీను, అడ్డగళ్ల శ్రీను, మురమళ్ళ భగవాన్, గూడూరి పెదబాబు,బళ్ళ సత్యనారాయణ, లింగోలు శ్రీను, గుర్రం శారదా,పలు గ్రామాల నుండి జనసైనికులు, వీర మహిళలు, ఎన్డిఎ కూటమి నాయకులు పలు మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని బాణా సంచా కాల్పులతో వేడుకలు నిర్వహించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం



**-మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం అని కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని లొల్ల గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సర్పంచ్ కాయల జగన్నాథంతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఒకేసారి పింఛను మొత్తాన్ని రూ 4 వేలు పెంచిన అంశాన్ని తల్లికి వందనం పథకంలో ఇంటిలో ఉన్న పిల్లలందరికీ నగదు జమ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు పాల్గొన్నారు.

## సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా

# ప్రజలకు మరింత మెరుగైన సేవలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్** : సబ్‌పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కేంద్ర, కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖా సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. పెద్దాపురం పట్టణంలో కోటి 78 లక్షలతో నిధులతో నూతనంగా నిర్మించిన సబ్ పోస్ట్ ఆఫీస్ భవానిన్ని కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం మధ్యాహ్నం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం సమీపంలో 390 చ.మీ. స్థలంలో 2464 చ.అ.విస్తీర్ణంలో రెండు అంతస్థులుగా ఈ భవానాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దాపురం ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ తపాలా సంస్థ పట్టణాలతో పాటు మారుమూల గ్రామాల ప్రజలకు 170 సం.లుగా సేవలందిస్తూ ప్రజల జీవితాలలో అంతర్భాగంగా మారిందన్నారు. కావున తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి చంద్రశేఖర్ కోరారు. అనంతరం కాకినాడ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ దాసరి సూర్య ఉమ నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కర్రి పద్మశ్రీ, స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, నూతన భవన శిలాఫలకంతో పాటు, సబ్ పోస్ట్ ఆఫీస్ కౌంటర్లను ప్రారంభించి వారు మాట్లాడుతూ పోస్ట్‌ఆఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ దాసరి సూర్య ఉమా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పోస్ట్‌ఆఫీస్ ద్వారా అందించే సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఆర్ఎస్ కాల్స్‌పై పంచాయతీలలో అవగాహన కల్పించాలి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : గ్రామ పంచాయతీలలో పారిశుద్యంలో భాగంగా ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ ప్రగతి విషయంపై పంచాయతీరాజ్ కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సూచనల మేరకు పెద్దాపురం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ డి.శ్రీలలిత మరియు డిప్యూటీ ఎంపిడిఓ జి.వి.శేఖర్‌రెడ్డిలు గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు ఐవిఆర్ఎస్ ఫీడ్‌బాక్ ప్రగతి పెంపొందుటకై చేపట్టవలసిన శానిటేషన్ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ జనాభాకు సరిపడా విధంగా క్లాప్ మిత్రల నియమకం, రిక్షాలు, యంత్రాల పనితీరుపై చర్చించారు. అనంతరం బంగారు కుటుంబాల దత్తత స్వీకరణ మార్గదర్శకాలపై తెలపడం జరిగింది.

# వెంకన్న సన్నిధిలో బోడె రామచంద్ర యాదవ్



**ఆత్రేయపురం,మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారిని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ గురువారం వాడపల్లి వచ్చిన ఆయనకు దేవస్థానం సిబ్బంది స్వాగతం పలికారు. రామచంద్ర యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటం అందించారు.

# రోటరీ వృద్ధాశ్రమంలో ఘనంగా నల్లమిల్లి జన్మదిన వేడుకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : రోటేరియన్ నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, కుటుంబంతో కలిసి రాయుడుపాలెంలో ఉన్న చంద్రు సుబ్బయ్యమ్మ రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రోటేరియన్ ఈశ్వర్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులందరికీ 2 సెట్లు బెడ్‌షీట్లు, టవల్స్ మరియు 15 నీల్ కమల్ స్టూల్స్ ను డొనేషన్ చేశారు. రోటరీ ఒల్డ్ ఏజ్ హోమ్ చైర్మన్ డా॥ సతీష్ మాట్లాడుతూ అనవసర ఆర్భాటాలకు పోకుండా అసోమ్మును సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించి జన్మ సార్ధకం చేసుకోవాలని అన్నారు. డా॥సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయకుడు కర్రి వీర్రెడ్డి (చినబాబు )పాల్గొని నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డికి సాలువా కప్పి పుట్టిన రోజు కేక్ కట్ చేయించిజన్మదినశుభాకాంక్షలు తెలియజేసారు. వృద్ధాశృమంలో సేవా కార్యక్రమాలు ద్వారా జన్మదిన వేడుకలు జరుపుకోవడమేకాకఇన్‌మేట్స్ అందరికి అనేక బహుమతులను అందించడం గొప్పవిషయమని అభినందించారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ బోర్డు సభ్యులు లంక సాయి బాబు, బడిరెడ్డి వెంకన్న, నల్లమిల్లి మాచారెడ్డి, బుజ్జి, కర్రి చిన్నబాబు,కిషోర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.వృద్ధాశ్రమంలో నల్లమిల్లి ఈశ్వర్రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నల్లమిల్లి మాచారెడ్డి స్వాగతం పలికారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోటరాక్ట్ నూతన కార్యవర్గ ప్రారంభ వేడుక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గ సభ నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. రోటరీ క్లబ్ గత వంద సంవత్సరాలలో దేశ, విదేశాలలో ఎంతో చరిత్ర కలిగి సేవా కార్యక్రమాలలో నిస్వార్ధంగా ప్రజలకు అనేక రకాలైన సేవలందిస్తుంది. రోటరీ క్లబ్ వారు కళాశాల విద్యార్థులను సేవా కార్యక్రమాలలో ప్రోత్సహించడానికి ఆదిత్య డిగ్రీ కళాశాలలో రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక చేసి ప్రారంభ వేడుక నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన, పార్థనా గీతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ కాకినాడ గోల్డెన్ జూబ్లీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులను కూడా సేవలో భాగస్వామ్యం చేయడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ గోల్డెన్ జూబ్లీ ప్రెసిడెంట్ డాక్టర్ టివి గోపీనాథ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. సెక్రటరీ డాక్టర్ సానా ప్రవీణ్ మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతలో, కాలుష్య రహిత వాతావరణం నెలకొల్పుటలోను, అదే విధంగా ఏ ప్రాంతములలోనైనా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చదువులో ప్రోత్సాహకాలను కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయటం, విపత్కాల పరిస్థితులలో ప్రజలకు సహాయ కార్యక్రమాలు అందించడంలో కాకినాడ రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ బృందం ముందుంటారని తెలియజేశారు. ట్రెజరర్ వి ఉదయ్ చక్రవర్తి మాట్లాడుతూ యువతను సేవా కార్యక్రమాలవైపు తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసిన రోటరాక్ట్ క్లబ్ మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆర్ ఎ సి చైర్మన్ ఎస్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ యువతను సేవా మార్గం వైపు మరియు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో రోటరాక్ట్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడుతున్నాయని అన్నారు. ప్రస్తుత కాలంలో యువత విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ, కాకినాడ నగరంలో రోటరీక్లబ్ ద్వారా ఎటువంటి సేవా కార్యక్రమాల నిర్వహణలోనైనా ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ముందుంటారని తెలియజేశారు. పిడిఆర్ ప్రత్యూష నూతనంగా ఎంపికైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రోటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. క్లబ్ ప్రెసిడెంట్ గా బి.ఎస్సీ ఏఐ తృతీయ సంవత్సర విద్యార్థి ఎస్ అను భార్గవి, సెక్రటరీగా వై శైలజలతో కూడిన బృందాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. రోటరాక్ట్ నూతన కార్యవర్గ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలు, వయోవృద్దుల సంక్షేమంపై కళాజాత



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం పెద్దాపురం పట్టణంలోని దర్గాసెంటర్, పాతబస్టాండ్ సెంటర్ల నందు వయోవృద్ధుల సంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతీ నెల రూ.4వేల పెన్షన్, కన్నబిడ్డలు తల్లితండ్రులను పట్టించుకోకపోతే ట్రిబ్యునల్ ద్వారా ప్రతీ నెల భరణం క్రింద రూ.10వేలు అందించే విధంగా తీసుకొచ్చిన చట్టాలపై ప్రజలలో కళాజాతల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాజాత సభ్యులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రజలలో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలలో భాగంగా వీర్రాజు కృష్ణ ఆధునిక వీధి నాటక బృందం ద్వారా ఈ అవగాహన కళాజాత నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

# అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ వద్దని చెప్పండి




–నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ సిపిఎం ప్రచారం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తమ ఇళ్లకు అదాని ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తే వద్దని చెప్పాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం ప్రారంభించారు. శనివారం సాయంత్రం 37వ డివిజన్ సుందరయ్య భవన్ పరిసరాలలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కమిటీ సీనియర్ సభ్యుడు దువ్వ శేషబాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల చట్టం చేసిందని తెలిపారు. ఆ చట్టానికి వైసిపి, టిడిపి రెండు పార్టీలు అనుకూలంగా ఓటు వేసాయన్నారు. దీని ఫలితంగా అదాని ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ప్రతి ఇంటికి ఏర్పాటు చేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. గత ప్రభుత్వ సమయంలో టిడిపి నాయకులు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టాలని పిలుపునిచ్చిన విషయం ప్రజలు మర్చిపోలేదన్నారు. కానీ అదే ఒప్పందం ప్రకారం స్మార్ట్ మీటర్లు బిగించడానికి కూటమి ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం దారుణమన్నారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటరు బిగిస్తే ప్రజలు ముందుగానే సెల్ఫోన్ వలె రీఛార్జ్ చేయించుకోవాలన్నారు. మొబైల్ రీఛార్జ్ డబ్బులు అయిపోగానే మొబైల్ కనెక్షన్ ఆగిపోయినట్లు స్మార్ట్ మీటర్ వల్ల విద్యుత్ సౌకర్యం కూడా హఠాత్తుగా ఆగిపోతుందన్నారు. మీటర్ కి అయ్యే ఖర్చు కూడా 9 సంవత్సరాల పాటు అద్దె రూపంలో వినియోగదారులపై భారం పడుతుందన్నారు. రాత్రి 6 గం నుండి 10 గంటల మధ్యలో విద్యుత్ వినియోగిస్తే ఎక్కువ ధర చెల్లించే విధంగా " టైం ఆఫ్ ది డే" అనే విధానం కూడా ఈ ఒప్పందం లో ఉందన్నారు. ఇప్పటికే కరెంటు బిల్లుల్లో రకరకాల పేర్లతో భారీగా చార్జీలు వేస్తున్నారని తెలిపారు. కాకినాడ నగరంలో చెత్త పన్నుకు వ్యతిరేకంగా ప్రజలు మాట్లాడటం వల్ల, ప్రజా సంఘాలు, సిపిఎం సహా వామపక్షాలు చేసిన ఆందోళన ఫలితంగా చెత్త పన్ను రద్దు చేశారని గమనించాలన్నారు. అదేవిధంగా అదాని ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఇంటికి బిగించడానికి వస్తే వద్దని చెప్పాలని నగర ప్రజలకు సిపిఎం విజ్ఞప్తి చేస్తుందన్నారు. కరెంటు బిల్లుల్లో వివిధ రకాల పేర్లతో వేస్తున్న చార్జీలను వ్యతిరేకించాలన్నారు.కరెంట్ చార్జీలు చెల్లించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఈ సందర్భంగా కొంతమంది ప్రజలు సిపిఎం బృందం వద్ద వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు కె.నాగజ్యోతి, మలక వెంకటరమణ లతో పాటు చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, టి.రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఖండవల్లి సెంటర్లో రోడ్డు ప్రమాదం-ఒక వ్యక్తి మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి జాతీయ సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఆచంట మండల వల్లూరు గ్రామానికి చెందిన నార్నిమెల్లి వేంకటేశ్వర రావు, తండ్రి: పెద్దిరాజు, వయస్సు. 42 ట్రాక్టర్ డ్రైవరు గా పనిచేస్తున్నట్లు జూలై 17 వ తేదీ గురువారం తెల్లవారుజామున పంగిడి నుండి మెటల్స్ తీసుకురావడానికి ట్రాక్టర్ వేసుకొని ఆచంట నుండి పంగిడి వెళుచుండగా ఖండవల్లి సెంటర్ వద్దకు వచ్చేసరికి వాహనాల వేగాన్ని నియంత్రించుటకు ఏర్పాటుచేసిన ఐరన్ డ్రమ్ములు గమనించకుండా వేగంగా వెళుతున్న ట్రాక్టరు ని కంట్రోల్ చేయలేక ప్రమాదవశాత్తు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ సడన్గా ఎడమవైపు చక్రాలు డ్రమ్మును గుద్దుకోవడంతో ట్రాక్టర్ యూటర్న్ తిరగడంతో, ట్రాక్టర్ నడుపుచున్న వేంకటేశ్వర రావు ఒక్కసారిగా ట్రాక్టర్ పై నుండి రోడ్డుపై పడిపోయి, ట్రాక్టర్ యొక్క ట్రాలీ టైరు అతని పై నుంచి వెళ్లడంతో ముఖం పై రక్తము గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినట్లు పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తెలియజేశారు. మృతుని భార్య వెంకట లక్ష్మీ ఫిర్యాదుపై పెరవలి ఎస్.ఐ యం. వేంకటేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిశుద్ధ్య మెరుగుకు కృషి చేయాలి



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** గ్రామాల్లోని ప్రతి ఒక్కరు పారిశుద్ధ్య మెరుగుకు కృషిచేయాలని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎస్.టి.వి. రాజేశ్వరరావు ఎంపీడీఓ శ్రీ.బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్లు అన్నారు మండలంలోని తాడిపూడి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు గ్రామ పారిశుద్ధ్య పరిస్థితులను తడి చెత్త, పొడి చెత్తను ఇంటి ఇంటినుండి వేర్వేరుగా సేకరిస్తున్నారా లేదా, చెత్త రిక్షా ప్రతి రోజు తిరుగుతోందా లేదా అనే అంశాలపై వారు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కార్యదర్శి వై. కృష్ణ తదితరులు ఉన్నారు.

# మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్గా కామేశ్వరి



**అనపర్తి, మేజర్న్యూస్ :** గ్రామీణ తపాలా ఉద్యోగుల మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్గా అనపర్తి మండలం దుప్పలపూడి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వై.కామేశ్వరి ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు నంద్యాలలో జరిగిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సదస్సులో ఆమె ఎన్నికయ్యారు. కామేశ్వరి గత దశాబ్ద కాలంగా పోస్టల్ యూనియన్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చురుకుగా పాల్గొంటున్నారు జిడిఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా నిరంతరం కృషి చేస్తున్నారు మహిళా ఉద్యోగులకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది రాష్ట్ర కన్వీనర్ గా కామేశ్వరి ఎంపిక పట్ల పలువురు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులంతా అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఆదిత్యలో మొదటి సంవత్సరం

# పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం




గండేపల్లి, మేజర్ న్యూస్ : సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలో గల ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఈసిఇ, మెకానికల్, సిసిఎన్, సివిల్ బ్రాంచ్ లకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు నేటి నుంచి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థి తల్లిదండ్రుల సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషా రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు తమ కర్తవ్యాన్ని లక్ష్యాలను నిరంతరం గుర్తెరిగి మసలుకోవాలి అన్నారు. ఆదిత్యపై అపార నమ్మకంతో తమ చిన్నారులను తమ సంస్థలో చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థి ఉన్నతికి ఆదిత్య యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని అయితే తల్లిదండ్రులు మీ వంతు సహకారం ఆదిత్యకు అందిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం ఎంతో సులభం అని తెలిపారు. పేదవాడిగా పుట్టడం మన తప్పు కాదు.. కానీ పేదవాడి గానే మరణిస్తే మాత్రం అది మన తప్పే అని డా.శేషారెడ్డి అన్నారు. విద్యారుల తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తరచు కళాశాలకు వచ్చి వారి యొక్క విద్యా పరమైన మరియు హాజరు తదితర సమాచారం తెలుసుకోవాలని పాలిటెక్నిక్ విద్యార్థులు అధిక శాతం పేద, దిగువ మధ్యతరగతి కి చెందిన కుటుంబాలకు చెందిన వారు కావున విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలి అని క్రమశిక్షణతో ఏ రోజు పాఠాలను ఆ రోజు అవగతం చేసుకుని సందేహాలను ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకుంటే ఉత్తీర్ణత సాధించడం పెద్ద కష్టం కాదు అని మంచి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగంతో మీ చిన్నారులను తీర్చిదిద్దటానికి మీరు మేము కలిసి ముందుకు సాగాలని సూచించారు. పాలిటెక్నిక్ పట్టాతో పాటు మంచి వార్షిక ఆదాయం తో ఉద్యోగం అందిస్తున్న నమ్మకమైన కళాశాల ఆదిత్య అని అందుకు ఆదిత్య తీసుకుంటున్న ప్రణాళిక బద్ధమైన చర్యలే అని అన్నారు.విద్యార్థి యొక్క నియమావళి ఆదిత్య యొక్క నిబంధనలు హాజరు యొక్క ప్రాముఖ్యత వారాంతపు నెలవారీ పరీక్షల వివరాలు తదితర విషయాలను గురించి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.టి.వి.ఎస్.కుమార్ తెలిపారు. ఆదిత్య లో తమ విద్యార్థులకు ప్రవేశం లభించడం ఆనందదాయకం అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ .ఏ. మాధవరావు. వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. సతీష్ తన ప్రసంగంలో విద్యార్థి కి ఉండవలసిన లక్షణాలు, దీక్ష, పట్టుదల, గురించి వివరించారు. తాను ఏమి కావాలనుకుంటున్నారనే విషయంపై నిర్దిష్టమైన అభిప్రాయం ఏర్పాటు చేసుకుని ఆ మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. వివిధ నాయకుల జీవితంలో జరిగిన సంఘటనలు ఉదహరిస్తూ సాగిన ప్రసంగం సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

# తడిచెత్త, పొడిచెత్త సేకరణ పరిశీలన



**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలం, పులిమేరు గ్రామంలో గురువారం పెద్దాపురం డివిల్‌డిఓ ఎం.శ్యామల ఇంటింటికి తడిచెత్త, పొడిచెత్త సేకరణ విధానాన్ని పరిశీలించి, చెత్త సేకరణపై పలు సూచనలు చేశారు. అలాగే స్వీపర్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని, గ్రామంలో ప్రతీరోజు తడిచెత్త, పొడిచెత్త సేకరణ విడివిడిగా జరగాలని, రోడ్డు పక్కన పశువుల పెంట వేసేవారికి, రోడ్డు ఆక్రమణలు చేసేవార్కి, తమ శానిటేషన్‌కు ఆటంకం కలిగించేవారికి నోటీసులు ఇచ్చి, వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలని, పంచాయతీ సెక్రటరీ ప్రతాప్‌కు ఆదేశించారు. అలాగే షాపులలో ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, షాపు యజమానులకు ఆమె సూచించడం జరిగింది.

# అంతర్జాతీయ మార్కెట్‌కు గిరిజన ఉత్పత్తులు



**-హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ హరిప్రసాద్**

**రంపచోడవరం, మేజర్‌న్యూస్** : గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటిహరిప్రసాద్ అన్నారు. రంపచోడవరంలోని ఆర్కా ఇకో రిసార్ట్స్‌లో గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజనులు వెదురుతో తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన లో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఆర్కా రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన వెదురుతో తయారుచేసిన పరికరాలను వారు పరిశీలించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ తాను కార్పొరేషన్ చైర్మన్ గా పదవి పొందిన తర్వాత మొట్టమొదటి పర్యటనకు రంపచోడవరం రావడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు పొందేందుకు అవసరమైన అన్ని అనుమతులు తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కళలపై ఉన్న మక్కువతోనే హస్తకళలను వారు ప్రోత్సహిస్తున్నారన్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రైస్ అనే హస్తకళల ప్రదర్శనలో 29 బహుమతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పది బహుమతులు వచ్చాయన్నారు. అనంతరం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం లో ఇటువంటి ఎన్నో రకాల అటవీ ఉత్పత్తులు ఉన్నాయని, ఇటువంటి ఉత్పత్తులకు మంచి గుర్తింపు తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం ఇటువంటి కళలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందేందుకు ప్రోత్సహిస్తుందని అన్నారు. అలాగే ఇలా హస్తకళల కార్మికులకు ప్రోత్సాహక రుణాలు కల్పించేందుకు తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి వారికి రుణాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి సత్యనారాయణ, అరకు పార్లమెంట్ ఇన్చార్జి వంపురి గంగులయ్య, రంపచోడవరం నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు కాకి స్వామి, రంపచోడవరం మండల జనసేన అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, నియోజకవర్గం పరిధిలోని 11 మండలాలకు చెందిన జనసేన మండల అధ్యక్షులు, వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిహైడ్రేషన్‌తో ఆరుగురు విద్యార్థినులకు అస్వస్థత



**జగ్గంపేట, మేజర్ న్యూస్** : జగ్గంపేటలోని కాండ్రేగుల హైస్కూల్లో డిహైడ్రేషన్ కారణంగా ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కాండ్రేగుల హైస్కూల్లో 165 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా 135 మంది గురువారం పాఠశాలకు హాజరు కావడం జరిగిందని హెచ్ఎం తెలిపారు. అయితే గురువారం తెల్లవారుజామున వర్షం రావడంతో, మరొకపక్క ఎండ ఒక్కపోతతో మూడు తరగతి గదులు మాత్రమే ఉండడంతో 135లో ఆరుగురు విద్యార్థినిలు అస్వస్థతకు గురై, ఫిట్స్ రావడం జరిగిందని హెచ్ఎం తెలిపారు.విద్య కమిటీ చైర్మ,న్ పాఠశాల ఉపాధ్యాయులు అస్వస్థతకు గురైన విద్యార్థులను తక్షణం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు విద్యార్థులు జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నలుగురు విద్యార్థులు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతానికి వాళ్ల పరిస్థితి క్షేమకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న జగ్గంపేట ఎంఈఓ ఆర్ స్వామి, తాసిల్దార్ జేవియర్ రమేష్ హాస్పటల్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడే విశాలమైన తరగతి గదులను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఎంఈఓ ఆర్ స్వామి మీడియాతో మాట్లాడారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులకు వైద్యం



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : జగ్గంపేట మండలం గొల్లలగుంట హైస్కూల్లో కాండ్రేగుల పిల్లలు అస్వస్థతకు గురైనారు. వారిని హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంటనే జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్య చికిత్స చేయించారు.

వరుపుల సూరిబాబు ఆధ్వర్యంలో అస్వస్థత గురైన పిల్లలను పరామర్శించిన జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు గౌరవ తోట నరసింహం, సీనియర్ నాయకులు తులా రాము, రాష్ట్ర వైస్సార్సీపీ పబ్లిసిటీ విభాగం జనరల్ సెక్రెటరీ రామకుర్తి జగదీశ్వర్ రావు (జగాలు), జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ వరుపుల సూరిబాబు , జగ్గంపేట నియోజకవర్గం వైస్సార్సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు కరటూరి వీర్రాజు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ కాపవరపు రమణ, జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూమాడి గణపతి, జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సప్ప రఘునాథ్, జగ్గంపేట టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, జగ్గంపేట నియోజకవర్గం కార్మిక విభాగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి (అబ్బు), రెడ్డి భాను ప్రతాప్, మేడిశెట్టి సింహాచలం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# జెఎన్‌టియుకెలో రెండురోజుల పాటు 'రోల్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఇన్ స్వర్ణాంధ్ర & వికసిత్ భారత్-2047'




**కాకినాడ, మేజర్ న్యూస్** :జెఎన్‌టియుకె ప్రాంగణంలో 'ఓక్' ఉత్సవాలు సందర్భంగా ది.17.07.2025 గురువారం నుండి రెండు రోజుల పాటు నిర్వహించనున్న 'రోల్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ఇన్ స్వర్ణాంధ్ర & వికసిత్ భారత్-2047' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. మొదటి రోజు గురువారం నిర్వహించిన కార్యక్రమానికి నలుగురు ముఖ్య ఉపన్యాసకులుగా హాజరయ్యారు.

తొలుత ఎన్‌బిఏ మరియు న్యాక్ ఛైర్మన్ ప్రొ.అనిల్ సహస్ర బుద్ధే ఆన్‌లైన్ ద్వారా సభికులను ఉద్దేశిస్తూ భారతదేశంలో పూర్వకాలంలో నిర్వహించిన తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాల సంస్కృతిని కొనియాడారు. వర్గీస్ కురియన్, స్వామినాధన్, ఎఫ్‌సి.కొహ్లి మొదలగు ప్రముఖుల పరిశోధనలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని విశదీకరించారు. భారతదేశంలో పరిశోధనపై 5శాతం మాత్రమే నిధులు మంజూరవుతున్నాయని, దీని వలన పరిశోధన కుంటుపడుతుందని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకునేలా ఇంజనీరింగ్ పాఠ్య ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. వికసిత్ భారత్-2047కు విద్యావ్యవస్థ పటిష్టం కావాలని, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, క్లీన్ ఇండియా, క్లీన్ ఆంధ్రా, డిజిటల్ లావాదేవీలు మెరుగుపడాలని, రక్షణ వ్యవస్థను ఆధునీకరించి ఆయుధాలు సమకూర్చుకునేలా ముందంజ వేయాలని, కొత్త ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, 2047కల్లా అందరికీ ఆహారం, నీరు, వసతి, ఉపాధి, అంతర్జాలం, విద్య, నైపుణ్యాలు, విద్యుత్, సుపరిపాలన మొదలగునవి ప్రజలకు పుష్కలంగా అందేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.సౌత్ ఏషియన్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ కె.కె.అగర్వాల్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం-2020 పట్టభద్రులను అందించడమే కాకుండా సమాజానికి పరిపూర్ణమైన వ్యక్తులను అందించేవిధంగా రూపొందించబడిందని కొనియాడారు. ఇంజనీరింగ్, మెడికల్ రంగాలు కలిపి అన్వేషణపై దృష్టిసారిస్తే దేశం ఆర్థిక బలోపేతం అవుతుందన్నారు. పరీక్షా విధానంలో పలు మార్పులు తీసుకురావచ్చునని, మూడు గంటల నుండి రెండు గంటలకు కుదించగలిగితే విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధత కావడం తేలిక అవుతుందన్నారు. మారుతున్న ఆధునిక సాంకేతికతపై పట్టు సాధిస్తే ప్రపంచీకరణ సవాళ్లను ఎదుర్కోవచ్చునన్నారు. సుందర్ పిచాయ్‌ను ప్రస్తావిస్తూ ఆయన ఐఐటిలో కాకుండా చిన్న కళాశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. ఎక్కడ చదివామన్నది కాదు...ఎలా చదివామన్నదే ముఖ్యమన్నారు.యుజిసి మాజీ ఛైర్మన్ ప్రొ.వేద్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను తప్పనిసరి చేయాలని, ఉన్నత విద్యలో ప్రతిభకు పట్టం కట్టాలని, స్త్రీ విద్యకు ప్రాముఖ్యతను ఇవ్వాలని, పరిశోధనకు ఎక్కువ నిధులు కేటాయించాలని, సైబర్ సెక్యూరిటీ, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌ను బోధించడమే కాకుండా సోషల్ సైన్సెస్‌కు కూడా ప్రాముఖ్యతను ఇవ్వాలని కోరారు. అమెరికా జిడిపిలో పరిశోధనకై 3.9% కేటాయిస్తారని, అదేభారతదేశంలో 0.65% మాత్రమే పరిమితమైపోయిందన్నారు. ఉన్నత విద్యలో లింగ వివక్షతను నిర్మూలించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ మరియు దూరవిద్యకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ మరియు పూర్వ విద్యార్థి ప్రొ.జానకీరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఎక్కువ ఒత్తిడికి గురవుతున్నారని, వారికి కళలు, క్రీడలు, పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి ఒత్తిడి నివారణకై చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రంగాలలో వస్తున్న మార్పులను అవలంభించాలన్నారు. సాంకేతిక విఘాతాలపై దృష్టి సారించి సైబర్ సెక్యూరిటీ మరియు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని సమస్యల పరిష్కారాలకు కృషి చేయాలన్నారు. ఏఐ వలన ఉద్యోగాలు కోల్పోమని, విద్యార్థులు ఏఐ వలన కలిగేబహు ప్రయోజనాలను అనుసరించాలన్నారు. అనంతరం 'రోల్‌ఆఫ్ ఇండస్ట్రియలిస్ట్స్ టు కొలాబొరేట్ విత్ అకడమిక్ ఇనిస్టిట్యూషన్స్, టు రియలైజ్ ద ఆబ్జక్టివ్స్ ఆఫ్ స్వర్ణాంధ్ర & వికసిత్ భారత్-2047' అనే అంశంపై ప్యానల్ డిస్కషన్ నిర్వహించారు. జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థి శ్రీ పివి.రావు అధ్యక్షత వహించిన ఈ ప్యానల్ డిస్కషన్‌లో డా.సరోజ అగర్వాల్, డా.సిమ్లా, శ్రీ వి.టి.చంద్రశేఖర్, డా.దాసరి రామకృష్ణ, శ్రీ కెవిఆర్ఎస్.మూర్తి, శ్రీ పి.సూర్యప్రకాష్‌లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, మాజీ కేంద్రమంత్రి డా.ఎం.ఎం.పల్లంరాజు, యూనివర్శిటీ ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్, రెక్టార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, 'ఓక్' ఉత్సవ కమిటీ ఛైర్మన్ ప్రొ.పి.ఉదయభాస్కర్, వైస్ ఛైర్మన్ ప్రొ.ఎస్.శ్రీనివాసకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.కె.పద్మరాజు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, పరిశ్రమల ప్రతినిధులు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్రటరీ & కరస్పాండెంట్స్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో సమస్యలు ఎదుర్కోవాలి



**-ట్రైన్ ఎస్ఐలు అంజలి, వాసి లత**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో సమస్యలు ఎదుర్కోవాలని ట్రైనింగ్ ఎస్ఐ లు అంజలి, వాసి లతలు అన్నారు. గురువారం జడ్డంగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ హై స్కూల్ నందు శక్తి టీం వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమం నిర్వహించారు. జడ్డంగి ఎస్ ఐ చినబాబు ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఎస్ఐ లు పాల్గొని విద్యార్థినిలకు ఇప్పటి నుండి సమాజంలో ఎదురుకోవాల్సిన సమస్యలు గురించి గుడ్ టచ్ బ్యాండ్ టచ్ గురించి వివరించారు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులకు గాని తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఉన్నారు.

# అన్నదాతలకు అండగా సహకార సంఘాలు

**-ఘనంగా చోడవరం,**
**ఉండూరు త్రీ మెన్ కమిటీలు ప్రమాణ స్వీకారం**
**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న**
**కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : అన్నదాతలకు అండగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు నిలుస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. గురువారం చోడవరం, ఉండూరు సహకార పరపతి సంఘాలకు (పిఎసిఎస్) ఎన్నికైన నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పిఎసిఎస్‌లు రైతులకు అందుబాటులో లేకుండా మరుగున పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలోబలోపేతం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48వేల 402 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి పిఎసిఎస్ లు దోహదపడతాయనటంలో సందేహం లేదన్నారు. దేశానికి వెన్నెముక ఐన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో త్వరలో నేరుగా సొమ్ము జమ చేస్తామని అన్నారు.

గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని పతనం చేశారని విమర్శించారు. పిఎసిఎస్‌ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన ఉండూరు, చోడవరం త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని వాసంశెట్టి సత్యం గారు ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు అందుబాటులో ఉంటూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో తహశీల్దార్ వెంకటలక్ష్మీ ప్రత్యేక పూజలు

**- వేద ఆశీర్వచనాలు అందజేసిన వేదపండితులు**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆషాఢ మాస జాతర మహోత్సవాలలో భాగంగా గురువారంపెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు.

ఈకార్యక్రమంలోవేదపండితులుఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయరామచంద్రప్రసాద్(నాని),రాయ విజయ్ కుమార్,సిబ్బంది వెంకటరమణ, వరహాలు,లోవ,శివ, వీఆర్వోలు సునీత, గంగాధరరావు, తదితరులు ఉన్నారు.

# ముంపు సమస్య పరిష్కరించండి.. మహాప్రభో..!



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : తరచూ ముంపు బారిన పడి ఇబ్బందులు పడుతున్నామంటూ లొల్ల వాడపల్లి మెర్లపాలెం రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం నీటి సంఘాల అధ్యక్షులు బాధిత రైతులతో జరిగిన సమావేశంలో పలువురు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు మాట్లాడుతూ రైతులకు ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లటం జరిగిందన్నారు ఊబలంక రావులపాలెం తదితర చోట్ల ఆక్రమణలు విపరీతంగా పెరిగిపోవడంతో ముక్తేశ్వరం కాలువ ఎగపోటు ఎక్కి మన ప్రాంత పొలాలు తరచూ ముంపు బారిన పడుతున్నాయి అన్నారు ఇందుకోసం నిర్మించిన సైఫాన్లు వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ర్యాలీ తదితర ప్రాంతా రైతులు కొన్ని అభ్యంతరాలు లేవనెత్తారు. సైఫన్ వినియోగంలోకి తీసుకువస్తే ముంపు నీరు అంతా మా పంట పొలాలపై పడుతుందన్నారు. ఈ విషయంలో ఇరు వర్గాల రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని కోరారు. దీనిపై డ్రైనేజ్ డి ఈ నాగార్జున ఏఈ జయలక్ష్మి మాట్లాడుతూ సైఫాన్లు ట్రయల్ రన్ నిర్వహించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాను అనడంతో అందరూ శాంతించారు. అనంతరం సైఫాన్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లాకు పర్యవేక్షకుడు కుమార్ నీటి సంఘం అధ్యక్షులు పుత్ర సాయిరాం బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వైద్యులు నిర్లక్ష్యంపై చర్యలు తోసుకోకపోతే 21న ఐటీడీఏ ముట్టడి



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఏరియా హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని, ఆదివాసీ మహిళ పార్వతి మృతికి కారకులైన వైద్యులను శిక్షించాలంటూ రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని ఈనెల 21న ముట్టడిస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు గురువారం తెలిపారు. రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, అలాగే వై.రామవరం మండలానికి చెందిన ఆదివాసి మహిళ కాకూరి పార్వతి మృతికి కారుకులైన వైద్యులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ ని ముట్టడించనున్నట్లు రంపచోడవరంలో జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు అన్నారు. హాస్పటల్లో ఉన్న డాక్టర్లు రోగుల ప్రాణాలు కాపాడటానికే గాని ప్రాణాలు తీయడానికి కాదని, ఆదివాసి మహిళ పార్వతి ప్రసవం జరిగిన తర్వాత మృతి చెందితే ఆ విషయాన్ని బయటకి తెలియకుండా గోప్యంగా ఉంచడానికి గల కారణం వైద్యులు తప్పిదం కాదా అని ఆయన ప్రశ్నించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ వివరణ తమ డాక్టర్లను కాపాడుకోవడం కోసమేనని, అంతేకానీ ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నామన్న పశ్చాతాపం వారిలో లేదని ఆయన విమర్శించారు. హాస్పటల్స్‌లో డాక్టర్లు, వైద్య సిబ్బంది పని చేసేది మనుషులు ప్రాణాలు కాపాడటం కోసమేనని, నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ రోగుల ప్రాణాలతో ఆడుకోవడానికి కాదని అన్నారు. ప్రాణం పోయిన తర్వాత వైద్య పరిభాషలో ఉండే సాకులు చూపించి తప్పించుకోవడం వైద్యులకు పరిపాటైపోయిందని ఆయన మండిపడ్డారు. ఒకపక్క జిల్లా కలెక్టర్ మాతా శిశు మరణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నా వైద్యుల్లో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని దీనికి కారణం వారిని ఎవరు ఏమి చేయలేరనే గర్వమే అని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఆదివాసీ రోగులు ఆసుపత్రిలో జాయిన్ అయినప్పటికీ ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నయని, ఈ విషయంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఏజెన్సీలో మాతా శిశు మరణాలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏమాత్రం సహించదని దీనిపై ఉద్యమం మరింత తీవ్రతరంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో పార్వతి మృతి చెందినప్పుడు స్పందించని సూపర్డెంట్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ విషయం తెలిసి స్పందిస్తే ఇప్పుడు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి స్పందిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. వైద్యులు ప్రాణాలు కాపాడటానికి తమ సాయశక్తులు కృషి చేస్తారనే వాస్తవం తమకు తెలుసని అందరూ వైద్యులని ఆదివాసి సంక్షేమ పరిషత్ తప్పు పట్టట్లేదని పార్వతి మృతి విషయంలో మాత్రం వైద్యులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఇది తమ సంఘం దర్యాప్తులో వెల్లడైందని, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయదన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ముట్టడికి ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ పరిధిలో గల అన్ని మండల కమిటీలు కార్యకర్తలతో పాటు ఆదివాసి ప్రజానీకం పాల్గొనాలని పిలుపునిచ్చారు. వైద్యుల నిర్లక్ష్యం పై ఆదివాసులు ప్రశ్నించకపోతే ఆదివాసులు ప్రాణాలకు రక్షణ ఉండదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్ ,కడబాల శ్రీనుబాబు, చిలకల గుణేశ్వరరావు, వెన్నెల చిన్నారావు, మామిడి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఏర్పాటు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాడేపల్లిగూడెం ప్రాజెక్ట్ మొట్టమొదటి మహాసభ తాడేపల్లిగూడెం సిఐటియు కార్యాలయంలో జె శ్యామల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ ను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఝాన్సీ ప్రాజెక్టు కార్యదర్శి అశ్విని మాట్లాడుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పైన అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనాలు 26000 ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని, పని భారాన్ని తగ్గించాలని, ఫేసి యాప్‌ని రద్దు చేయాలని, బీమా సౌకర్యాన్ని కల్పించాలి, అలాగే సంక్షేమ పథకాలు అమలు చేయాలి, టి ఏ బిల్లు అలాగే కరెంట్ బిల్లు అమలు చేయాలనికోరారు.

అంగన్వాడి ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షురాలు జి దేనా స్వరూపరాణి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జే శ్యామలా కుమారి, కార్యదర్శి ఎండి హసీనా బేగం, కోశాధికారి ఆర్ అనురాధ, వీ కనకమహాలక్ష్మి, కమిటీ సభ్యులు 26 మందితో ఎన్నిక జరిగింది.

# జ్యోతుల నెహ్రూను ఎప్పుడూ గౌరవిస్తాం

**– మీడియా సమావేశంలో బొదిరెడ్ల సుబ్బారావు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేటలో గురువారం సాయంత్రం కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో సుబ్బారావు మాట్లాడుతూ ఇవల వైసిపి నాయకులు నిర్వహించిన వైసిపి మండల విస్తృతస్థాయి సమావేశంలో పెద్దలను గౌరవిస్తామని నెహ్రూని ఎప్పుడు అగౌరవంగా మాట్లాడలేదని, గతంలో ఆయన మాట్లాడిన తప్పును సరిదిద్దుకుంటూ కార్యకర్తలకు చెప్పడంతో సుబ్బారావు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా మాజీమంత్రి తోట నరసింహం, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇద్దరూ బావ అంటే బావ అనుకుంటూ మాట్లాడడమే తప్ప ఎప్పుడు విమర్శించుకోలేదన్నారు. 420, సన్నాసులు అని రాంజీ ఇటీవల అనడం జరిగిందని మేము మిమ్మల్ని సన్మాసులు అనాలని అనుకోమన్నారు. మా నాయకుడు ఆ సంస్కృతి మాకు నేర్పలేదన్నారు. మీరు కూడా మీ కార్యకర్తలను గౌరవించండి, 420, సన్నాసుల్లా చూడవద్దని హితవు పలికారు. రామవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు రావుల రాజా స్థాయి గురించి మాట్లాడటంపై ఆయన మండిపడ్డారు. మీ స్థాయి ఏమిటో మీరు తీసుకోవాలన్నారు. మా స్థాయి ఏమిటో మాకు తెలుసన్నారు. మేము ఏ కార్యక్రమం చేసిన ఎవరి వెంట వెళ్లినా జ్యోతుల నెహ్రూ,జ్యోతుల నవీన్ కుమార్ వెంటే ఎప్పుడు ఉన్నామన్నారు. మేము ఎప్పుడూ వేరే వ్యక్తులకు ఫోన్ చేసి మా వ్యక్తిగత పనులు చేయించుకోలేదన్నారు. మీరు వైసీపీ పార్టీలో ఉంటూ మా పార్టీ నాయకులకు ఫోన్ చేసి మీరు చేయించుకున్న పనులను గుర్తు తెచ్చుకోవాలన్నారు. పుష్కర లిప్టు గురించి మీరు మాట్లాడ్డంపై హాస్యం వ్యక్తం చేశారు. గత మీ వైసీపీ ప్రభుత్వంలో రైతులను దమ్ము చేసుకోకుండా రైతులు ఆ పరిస్థితుల్లో ఉండడానికి మీ నాయకులు,వైసిపి పార్టీ కారణమన్నారు. మా నాయకుడు జ్యోతుల నెహ్రూ గెలిచిన వెంటనే ఒక రైతుబిడ్డగా తాళ్లూరు లిప్టు పనుల కోసం అమరావతిలో ఫైల్స్ పట్టుకుని తిరుగుతూ వాటికి టెండర్లు తీసుకువచ్చిన ఘనత జ్యోతుల నెహ్రూ కే దక్కుతుందన్నారు. పుష్కర లిప్టుకు శాశ్వత పరిష్కారం జ్యోతుల నెహ్రూ గారి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు..

శివాలయం కమిటీకి ఆరు లక్షల రూపాయలు బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.వాటి మీద వచ్చిన ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్నారు. అయితే ఒక సంవత్సరంలో 15 లక్షలు వచ్చిందని విమర్శిస్తున్న మీరు గత ఐదు సంవత్సరాలు అధికారంలో 75 లక్షలు ఏమి చేశారని ప్రశ్నించారు. దీనిపై మీ నాయకులు,మీరు బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. రామాలయానికి, శివాలయ ప్రహరీ నిర్మాణానికి మీరు రావాలని పిలిచారు. మీ గ్రామంలో మీ నాయకుడు గోపీనాథను అడిగి వివరాలు తెలుసుకోండి అని సూచించారు.

# సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మవారికి సారె కార్యక్రమం




**చింతూరు,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని చింతూరు మండలం, ఎర్రంపేట గ్రామంలో గురువారం ఉదయం ముత్యాలమ్మ అమ్మవారికి సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఆషాడ మాసం అమ్మవారి సారె"కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ సవలం పద్మావతి, మహిళా కన్వీనర్ అల్లి కృష్ణ వేణి ,సహా కన్వీనర్ యర్ర రమాదేవి, ఎర్రంపేట గ్రామ కన్వీనర్ సరోజిని ,వనవాసి కార్యకర్త సుభాషిణి ,స్థానిక మహిళా భక్తులు పాల్గొన్నారు. స్థానిక మహిళలు అందరూ సామూహికంగా పసుపు నీళ్ళతో, సారెతో ఊరేగింపుగా వచ్చి ఆషాడం సారె సమర్పణ చేసుకోవడమైనది. జిల్లా మహిళా కన్వీనర్ పద్మావతి వచ్చిన భక్తులకు సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలియచేస్తూ ఎందుకు చేసుకుంటున్నామో వివరించి, మహిళా విభాగం చేస్తున్న కార్యక్రమాలను కూడా వివరించడమైనది.

# ఘనంగా 'బాపనమ్మ' బోనాలు మహోత్సవం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గిరిజన ఆరాధ్య దేవత మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా బోనాలు మహోత్సవం ఆలయ అధికారి సత్యరమేష్ ఆధ్వర్యంలో అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, ఎలక్షన్ కమిటీ అబ్జర్వర్ శ్రీనివాస యాదవ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి సతీమణి రాణి ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఫల పుష్పాలు, చీర సారే, బోనం సమర్పించారు. సీతపల్లి గ్రామ ఆడ పడుచులు బోనాలు శిరస్సున ధరించి, అధిక సంఖ్యలో భక్తులు, విశ్వహిందూ పరిషత్ రంపచోడవరం జిల్లా సత్సంగ ప్రముఖ నల్లమిల్లి వేంకట రామారెడ్డి సతీ సమేతంగా పాల్గొని అమ్మవారి సన్నిధికి చేరుకుని బోనాల సమర్పించారు. ఈసందర్భంగా భక్తులు బాపనమ్మ అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# క్రీడా వసతులు కల్పన ద్వారా పోలీసులు మానసిక ఒత్తిడిని అధిగమించాలి

**– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్....**




**అమలాపురం, మేజర్ న్యూస్ :** క్రీడా వసతులు కల్పన ద్వారా పోలీసులు రక్షక బటులు మానసిక ఒత్తిడిని అధిగమించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పట్టణ మునందు %ఖుంప్త్రశీని ఎశ్రీవంంశీఅ% టెన్నిస్ కోర్టును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన టెన్నిస్ క్రీడలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వ హణలో ఉన్న పోలీసులు విధులు అనంతరం మానసిక ఆరోగ్యాన్ని పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడావసతులను సద్విని యోగం చేసుకొని ఆహ్లాద కరంగా జీవనాన్ని గడ పాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరిం టెండెంట్ బి కృష్ణారావు దేవి సీ ఫుడ్స్ సిఎండి బ్రహ్మా నందం అడ్మిన్ ఎస్పీ ఏవీఎస్ కెవి ప్రసాద్ డి.ఎస్.పి టిఎస్ఆర్కే ప్రసాద్ ఏ ఆర్ డి ఎస్ పి సుబ్బరాజు మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.